క్లుప్తంగా

వేణుగోపాలునికి ప్రత్యేక పూజలు



కంచికచర్ల: మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో కొలువై ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు జరిగాయి. వేకువజామున 4గంటలకు ఆలయ అర్చకుడు కేశవబాబు స్వామి వారికి పూజలు ప్రారంభించారు. తెల్లవారుజామునే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారికి పంచామృతాలు, పాలు నెయ్యి, తేనె, పూజా సామగ్రిని సమర్పించారు. మధ్యాహ్నా సమయంలో స్వామి వారిని పూలతో, అరటి ఆకులు, చెరకు గడలు, తులసి మాలలతో అందంగా అలంకారం చేశారు. మహన్యాసపూర్వక అభిషేకాలు, నీరాజన మంత్ర పుష్పాలు, అష్టోత్తర పూజలు చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రామలింగేశ్వరునికి విశేష పూజలు



నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తిక మాసం, ద్వాదశి శుక్రవారం నేపథ్యంలో విశేష పూజలు జరిగాయి. స్వామి వారికి పంచామృత అభిషేకాలతో పాటు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మురుగునీరు పారుదలకు ప్రత్యేక చర్యలు

కంచికచర్ల: గ్రామంలో మురుగునీరు పారుదల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచి బొక్కా రవికుమార్ తెలిపారు. మండలంలోని గండేపల్లి ఎస్సీకాలనీలో డ్రైనేజీలో మురుగునీరు పారుదల కాకపోవటంతో కాల్వలో పేరుకపోయిన చెత్తా చెదారాన్ని తొలగించేందుకు శుక్రవారం అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వేయటంతో పాటు డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. అయితే గతంలో వేసిన డ్రైనేజీల్లో చెత్తా చెదారం పేరుకుపోవటంతో వాటిని తొలగించి మురుగునీరు పారుదల అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా రోడ్ల వెంబడి బ్లీచింగ్, సున్నం చల్లిస్తున్నామని రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్‌లో కాలుష్యం నివారణకు చర్యలు

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యం నివారణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆ సంస్థ చీఫ్ ఇంజినీర్ పి.నవీన్‌గౌతమ్ తెలిపారు. కాలుష్యంపై ఓ పత్రికలో(సాక్షి కాదు) వచ్చిన కథనానికి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీఎంఈటీ భూగర్భ జలాలు పరీక్షించి నిర్దిష్ట పరిమితిలోపే లోహాలు ఉన్నాయని నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు. కండెన్సర్ నుంచి విడుదల చేస్తున్న వేడినీటితో జలచరాలకు ఎటువంటి నష్టం లేదని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారు పరిశీలించి నివేదిక ఇచ్చారన్నారు. అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధన ప్రకారం బూడిద చెరువు నుంచి ప్రెయాష్ తరలింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిసర గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పశువుల సంరక్షణకు పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ జెన్‌కో నియమించిన ఎనీపీసీ నిపుణుల కమిటీ సూచనల మేరకు అన్ని యూనిట్ల వార్షిక మరమ్మతులు చేపట్టాలని ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు ఈనెలాఖరు నుంచి యూనిట్ల మరమ్మతులు మొదలు పెడతామని ప్రకటనలో పేర్కొన్నారు.

భర్త మృతిపై భార్య ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రమాదవశాత్తూ రోడ్డుపై పడి గాయపడిన తన భర్త చికిత్స పొందుతూ మృతి చెందడంపై భార్య కొత్తపేట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఘటనపై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. వించిపేట లక్ష్మయ్య వీధికి చెందిన అన్వర్ ఖాన్, పఠాన్ అంటున ఖాలిక్ భార్యాభర్తలు. అన్వర్ ఖాన్ కొంత కాలంగా అనారోగ్యంగా ఉండటంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం అన్వర్ ఖాన్ ఆసుపత్రికి వెళ్లే తరుణంలో బండిపై ఎక్కుతూ ప్రమాదశాత్తు కింద పడి తలకు గాయమైంది. ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన అన్వర్‌ఖాన్ తన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కుటుంబ సభ్యులకు చెప్పడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. భార్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జగ్గయ్యపేటలో జనసునామీ

- సామాజిక సాధికార యాత్రకు పేటలో జననీరాజనం
- నియోజకవర్గంలో 593.47 కోట్లతో అభివృద్ధి
- అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఉదయభాను



జగ్గయ్యపేటలో సామాజిక సాధికార యాత్రలో నేతల ప్రసంగాలకు చెయ్యెత్తి హర్షధ్వానాలతో మద్దతు పలుకుతున్న అక్కచెల్లెమ్మలు



సామాజిక సాధికార యాత్రకు హాజరైన నేతలకు క్రేన్‌తో గజమాల వేస్తున్న కార్యకర్తలు



గీతాలు ఆలపిస్తున్న వంగపండు ఉష బృందం



కేరళ కళాకారుల డప్పు వాయిద్యాలు



సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేటఅర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ పలు రాష్ట్రాలకు ఆదర్శంగా పాలన అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని బలుసుపాడు సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన సామాజిక బస్సు యాత్ర ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణం జనంతో నిండిపోయి కిటకిటలాడింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ఉదయభాను ప్రసంగిస్తూ 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాష్ట్రంలో ఏనాడూ జరగని అభివృద్ధి ప్రస్తుత జగనన్న పాలనలోనే సాధ్యమయిందన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదర్శ పాలనను ప్రజల ముంగిటకు తీసుకువెళుతున్నారని తెలిపారు.

రాష్ట్రంలో సంక్షేమ విప్లవం

రాష్ట్రంలో డీబీటీ ద్వారా రూ.2 లక్షల 40 వేల కోట్లు, నాన్ బీటీ ద్వారా రూ.1 లక్షా 70 వేల కోట్లు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో నాలుగున్నరేళ్లలో రూ.593.47 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర చరిత్రలో ప్రజలు ఎన్నడూ కనీవినీ ఎరుగని సంక్షేమ విప్లవం అన్నారు. ముఖ్యంగా పేట ప్రజల చిరకాల వాంఛ అయిన ముక్త్యాలలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలను కలుపుతూ రూ.65 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, రూ.14 కోట్లతో చిల్లకల్లు- జగ్గయ్యపేట ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణం, పేట పట్టణంలో మొదటి విడతగా రూ.3 కోట్లు, రెండవ విడతలో రూ.7 కోట్లతో పర్యాటక కేంద్రంగా ఊర చెరువు అభివృద్ధి, రూ.3 కోట్లతో పట్టణంలో ప్రభుత్వాస్పత్రి ఆధునికీకరణ, 30 నుంచి 50 పడకలకు పెంపు, నియోజకవర్గంలో 10 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించుకునేవారికి రూ.156 కోట్లు మంజూరు చేసి పలుచోట్ల గృహనిర్మాణాలు చేపట్టామన్నారు. పేట పట్టణంలో రూ.75 లక్షలతో షాదీఖానా నిర్మాణం, రూ.2.50 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం, రూ.కోటితో హైవే బస్టాండ్ నిర్మాణంలో ఉన్నాయన్నారు. పట్టణంలో టిడ్కో గృహాలకు సంబంధించి గత ప్రభుత్వం బకాయి రూ.48 కోట్లు జగన్ సీఎం అయ్యాక వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చెల్లించి రూ.25.50 కోట్లు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 124 పాఠశాలలను రూ.47.58 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. పేట మున్సిపాలిటీలో రూ.90.20 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, పైపులైన్లు, రెండు అర్బన్ హెల్త్ సెంటర్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక...

పట్టణంలో తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష టీడీపీ వారు తమకు ఎక్కడ ప్రజల్లో మంచి పేరు వస్తుందో అని కోర్టుల్లో కేసులు వేస్తూ అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే ఉదయభాను తెలిపారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలపై, పర్యాటక కేంద్రంగా ఊర చెరువు అభివృద్ధిపై కేసులు వేశారన్నారు. అభివృద్ధి ప్రజలకు కనిపిస్తున్నా, టీడీపీ వారికి మాత్రం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అన్ని విషయాలను గమనిస్తున్న ప్రజలు 2024 ఎన్నికల్లో టీడీపీ వారికి గుణపాఠం చెపుతారని స్పష్టం చేశారు. సంక్షేమ పాలనను కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకుడు వేల్పుల రవికుమార్, పట్టణ, మండల అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, శ్రీనివాస గౌడ్, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల అధ్యక్షులు గుత్తా శంకరరావు, కనకపూడి భాస్కరరావు, ఎంపీపీ మార్కపూడి గాంధీ, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు విజిత, పలు సొసైటీల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చేసిన అతిథులను ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను సన్మానించారు. అతిథులకు క్రేన్‌తో గజమాలతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్వాగతం పలికారు. ర్యాలీలో రైతుబజారు వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

పాఠశాలల రూపురేఖలు మార్చిన సీఎం జగన్

వై ఏపీ నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్సీ అరుణకుమార్



చందర్లపాడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

చందర్లపాడు(నందిగామ టౌన్): చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారని శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. చందర్లపాడు-1 సచివాలయ పరిధిలో శుక్రవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన అరుణకుమార్‌కు గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా సచివాలయం వద్దకు తీసుకెళ్లారు. మహిళలు అడుగడుగునా హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.16వేల కోట్ల నిధులు వెచ్చించి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. నిరుపేదల పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే మంచి మనసుతో అమ్మ ఒడి పథకాన్ని రూపొందించి ప్రతి ఏటా రూ.13 వేలను తల్లి ఖాతాలో జమ చేస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేదల పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తుంటే చంద్రబాబు, టీడీపీ నేతలు మాత్రం అడ్డుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, సర్పంచ్ కస్తాల పున్నమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, నాయకులు వైఎస్ఎస్ ప్రసాద్, వెలగపూడి వెంకటేశ్వరరావు, శాఖమూరు వెంకట కుమారి, కొతారు దశరథరామయ్య, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అడవిరావులపాడులో..

మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు పాల్గొని సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల పక్షపాతి అన్నారు. ముఖ్యంగా ప్రజలకు మంచి చేయాల్సి వస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించని మనస్తత్వం జగన్‌మోహన్‌రెడ్డి సొంతమని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల రంగ, సర్పంచ్ సూరా వెంకట నర్సమ్మ, నాయకులు సూరా కొండ, కృష్ణ, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరికీ రక్షిత మంచినీరు అందించడమే ధ్యేయం

- రూ.1.13 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంక్
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామటౌన్: ప్రజలందరికీ రక్షిత మంచినీటిని అందించటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. పట్టణంలోని అనాసాగరంలో రక్షిత మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా తాత్కాలిక పనులు కాకుండా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా అనాసాగరంలో ఏళ్ల తరబడి సమస్యలు ఉన్నా గత ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా సమస్యలను తెలుసుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రూ.1.13 కోట్ల నిధులు మంజూరు

అనాసాగరంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.1.13 కోట్ల నిధులు మంజూరు చేశారని జగన్ మోహనరావు తెలిపారు. గతంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ స్థానంలో మరొక చోట ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో రూ.70 లక్షలతో పాతకాలం నాటి పైప్‌లైన్ స్థానంలో నూతన పైప్‌లైన్‌లు వేసినట్లు తెలిపారు. అనాసాగరంలో ఓపెన్ జిమ్, అర్బన్ హెల్త్ క్లినిక్‌లతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని గర్వంగా చెబుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాములపాటి రమేష్, కరి రవీంద్ర, మందా మరియమ్మ, గుడివాడ సాంబశివరావు, బాపట్ల సాంబయ్య, చాపల మల్లికార్జునరావు, ఓర్సు జ్వాల, విశ్వనాథపల్లి కృపారావు, కోలేటి సుబ్బారావు, కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వీరులపాడు: అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామ శివారు రంగాపురం గ్రామంలో చేపడుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.ఐదు లక్షల జిల్లా పరిషత్ నిధులతో గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో గ్రామంలోని అన్ని అంతర్గత రహదారులను ప్రాధాన్యతాక్రమంలో సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయ భవనాలతో పాటు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, వైస్ ఎంపీపీ నాగుల్ మీరా, సర్పంచ్ రమావత్ కోటి, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, రమావత్ రాము, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): హెయిర్ కలర్ నీళ్లలో కలుపుకుని తాగి వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పాత రాజరాజేశ్వరిపేట మణికంఠ మెడికల్ షాపు ప్రాంతానికి చెందిన షేక్. సల్మా, రసూల్ భార్యాభర్తలు. వీరికి ఆరేళ్ల కిందట వివాహం కాగా ఒక కుమార్తె ఉంది. కొంతకాలంగా రసూల్ తల్లి నూరున్నీసా కోడలిని వేధిస్తోంది. గురువారం సల్మా, రసూల్‌లది పెళ్లిరోజు కావడంతో బయటకు వెళ్లాలని భావించారు. అయితే అత్త కారణంగా వెళ్లలేదు. దీంతో మనస్తాపానికి గురైన సల్మా శుక్రవారం ఉదయం తలకు వేసుకునే రంగును నీళ్లలో కలుపుకుని తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

గొట్టుముక్కలలో ఫ్లోరోసిస్ సామాజిక సర్వే



గొట్టుముక్కల ధనలక్ష్మీ నగర్‌లో ఫ్లోరోసిస్ సామాజిక సర్వే నిర్వహిస్తున్న వైద్యులు

కంచికచర్ల: మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో ఫ్లోరోసిస్ సామాజిక సర్వే జరిగిందని కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ శ్రావణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ బద్రీనాథ్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటిని తాగాలని, నల్ల ఉప్పుతో తయారు చేసిన పదార్థాలను తినకూడదన్నారు. పిల్లలు రోడ్ల పక్కన తయారు చేసే ప్యాకెట్ ఫుడ్‌ను తింటే రోగాల బారిన పడతారని హెచ్చరించారు. అనంతరం ఎస్సీ, బీసీ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ డి.స్నేహ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

3న ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన

మైలవరం: ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన కార్యక్రమం డిసెంబర్ 3న పూరగుట్టకు వెళ్లే రహదారిలోని ఏరువ గురవారెడ్డి మామిడి తోటలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు కాజా బీమా వెంకట మహేశ్వరరావు, రేపాక శ్రీనివాసరావు, చామర్తి వెంకట కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం శ్రీసత్యనారాయణస్వామి వ్రతం, అనంతరం ఆటపాటలు పోటీలు, మధ్యాహ్నం భోజనాలు ఉంటాయన్నారు.

నేడు వైఎస్సార్ అర్బన్ హెల్త్‌సెంటర్ ప్రారంభం



కొండపల్లిలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి మున్సిపాలిటీలో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. 2020వ ఏడాది జనవరిలో కొండపల్లి, ఇబ్రహీంపట్నం జంట గ్రా మాలను కలిపి ప్రభుత్వం మున్సిపాలిటీగా ఏర్పా టు చేసింది. 60వేల జనాభా కలిగిన కొండపల్లి ము న్సిపాలిటీలో రూ.1.60 కోట్లుతో రెండు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇబ్రహీంపట్నంలో ఇప్పటికే ఒక అర్బన్ పీహెచ్‌సీ రూ.80 లక్షలతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తుంది. కొండపల్లిలో రెండో యూపీహెచ్‌సీ స్థలం సమస్యతో ఆలస్యమైంది. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక దృష్టితో రెండో యూపీహెచ్‌సీ రూ.80 లక్షలతో నిర్మాణం చేపట్టారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించనున్నారు. పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్లతో మాతా శిశు మరణాలు నివారణ, సుఖ ప్రసవాలు, మధుమేహం, బీపీ, ఫిట్స్, ఆస్తమా, జ్వరాలు తదితర 65 రకాల వ్యాధులు, వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తా రు. వైద్య పరీక్షలతో పాటు 206 రకాల మందులు ఉచితంగా అందిస్తారు. ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్, డ్రెస్సింగ్ రూమ్, ఫార్మశీ, కౌన్సిలింగ్ రూమ్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగం వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి. పురుషులు, మహిళలకు ప్రత్యేక జనరల్ వార్డులు ఉన్నాయి.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు



మునుకుళ్ల ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

మునుకుళ్ల(తిరువూరు): ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు రాష్ట్రప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినందున రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాల్లోనే విక్రయించాలని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి సూచించారు. మండలంలోని మునుకుళ్ల రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ క్రాప్‌తో పంటలను అనుసంధానం చేసి అన్ని పథకాలను ఆర్బీకేల ద్వారా అందిస్తున్నామన్నారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ వెంకటకృష్ణ, జెడ్పీటీసీలు యరమల రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఏవో పద్మ పాల్గొన్నారు.